
మణికొండ: మున్సిపల్ కార్యాలయం వద్ద జెండాను ఆవిష్కరించిన కమిషనర్, పాల్గొన్న చైర్మన్, కౌన్సిలర్లు


గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న స్థానికులు


జెండాను ఆవిష్కరించిన చైర్మన్, పాల్గొన్న డైరెక్టర్లు


మంచిరేవులలోని సన్‌రైజ్ స్కూల్లో..

మదినిండా.. మువ్వన్నెల జెండా


ఝాన్సీ లక్ష్మీబాయి వేషధారణలో బాలిక


గాంధీనగర్‌లో జెండా ఎగరవేస్తున్న డి.సత్యనారాయణముదిరాజ్


ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో..

గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని గురువారం రాజేంద్రనగర్ నియోజకవర్గంలో జాతీయ జెండాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలు, కార్యాలయాలు, కమ్యూనిటీ హాళ్లలో జాతీయ జెండాలను ఎగరవేశారు. రాజకీయ నాయకులు, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, పోలీస్ అధికారులు తమ తమ కార్యాలయాల్లో మూడు రంగుల జెండాలను ఎగరవేసి భారత్‌మాతకి జై అనే నినాదాలతో హోరెత్తించారు.

– రాజేంద్రనగర్ జోన్‌బృందం


జాతీయ జెండాను ఎగరవేస్తున్న ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్


భగత్‌సింగ్ వేషధారణలో బాలుడు


బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో జెండా ఎగరవేస్తున్న మేయర్ మహేందర్‌గౌడ్


జెండా ఎగరవేస్తున్న అకాడమీ డైరెక్టర్, అడిషనల్ డీజీపీ సందీప్ శాండిల్య


హైదర్‌గూడలో జెండా ఎగరవేస్తున్న కార్పొరేటర్


శాస్త్రీపురంలో..


విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న కోకాపేట కౌన్సిలర్లు


బుద్వేల్‌లో జెండా ఆవిష్కరణలో పెండ్యాల సాయిమాలిక్ తదితరులు


ల్యాంకోహిల్స్‌లో: గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు


హైదర్‌గూడ సుభాష్‌చంద్రబోస్ విగ్రహం వద్ద మ్యాదం రామేశ్వర్‌రావు తదితరులు


కొండ లక్ష్మణ్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో..


ఏదోవార్డులో జాతీయ జెండా ఎగురవేసిన కౌన్సిలర్ నాజియా బేగం

గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు

రాజేంద్రనగర్: గవర్నర్ తమిళిసై పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ సోషల్ మీడియా కన్వీనర్ కొత్త సోల్కర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి గవర్నర్ తమిళిసైని ఉద్దేశించి మాట్లాడిన మాటలు తీవ్ర ఆక్షేపణీయంగా ఉన్నాయన్నారు. గౌరవమైన పదవిలో ఉండి ఒక రాజ్యాంగ పదవిలో ఉన్నటువంటి గవర్నర్‌పై అనుచితంగా మాట్లాడడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

టీఆర్ఎస్‌కు రోజులు దగ్గరపడ్డాయి..

మైలార్‌దేవ్‌పల్లి: దొరల గడీల రాజ్యం ముగింపు దశకు చేరుకుందని బీజేపీ రాష్ట్ర నాయకురాలు కొమిరెడ్డి ఉమామహేశ్వరిరెడ్డి అన్నారు. హైదర్‌గూడలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. జగిత్యాల ఎమ్మెల్యే స్థానిక మున్సిపల్ చైర్ పర్సన్ శ్రావణిపై వ్యక్తిగతంగా వేధింపులకు పాల్పడడంతో పాటు బహిరంగంగా విమర్శలు చేయడంతో ఆమె చైర్ పర్సన్‌కు రాజీనామా చేశారని వీటంనింటినీ రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్సీ కౌశిక్‌రెడ్డి గవర్నర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు.

ముగిసిన ప్రతిష్ఠాపన పూజలు

మణికొండ: మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని పంచవటి కాలనీలో గత ఐదు రోజులుగా కొనసాగుతున్న శ్రీ మహా గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, నవగ్రహ, శ్రీలలితా పరమేశ్వరీ సమేత శ్రీ కామేశ్వరస్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన పూజలు గురువారంతో ముగిశాయి. పూజల్లో భాగంగా గణపతి పూజ, రత్న న్యాసం, పంచలోహన్యాసం, శిఖర ప్రతిష్ట, యంత్ర ప్రతిష్ట, ధ్రువబింబ ప్రతిష్ట, అష్టబంధనం, ప్రాణప్రతిష్ఠ, నేత్రోన్మీలనం, ప్రతిష్ఠాంగ హోమములు, మహాపూర్ణాహుతి, బలిప్రదానం చేపట్టారు. చివరి రోజు పూజల్లో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, ఆలయ కమిటీ, కాలనీ సంక్షేమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంతో చదవాలి

మైలార్‌దేవ్‌పల్లి: విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టంతో చదవాలని మహబూబ్ నగర్, రంగారెడ్డి, హైదరాబాద్ ఉమ్మడి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ టీయూటీఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి, దేవన్నగారి మల్లారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులకు రాజ్యాంగం, చట్టం, హక్కులు బాధ్యతల గురించి అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు తమ పనిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకుని పనిచేస్తే విజయం వారి సొంతం అవుతుందన్నారు. సమాజంలో సత్ప్రవర్తన కలిగిన వారిని ఎల్లప్పుడు అందరూ గౌరవిస్తారని అందుకు విద్యార్థులందరూ నీతి నిజాయితీలను అలవర్చుకోవాలన్నారు.

ప్రశంస పత్రాల అందజేత


కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకుంటున్న లచ్చిరాం

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న ఇద్దరు అధికారులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకోవటంతో మున్సిపల్ కమిషనర్ సి. సత్యబాబు అభినందించారు. మున్సిపాలిటీ పరిధిలో శానిటేషన్ అధికారిగా పనిచేస్తున్న లచ్చిరాం, హరితహారం సూపర్ వైజర్‌గా పనిచేస్తున్న సీహెచ్ శ్రీకాంత్‌లకు గురువారం కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు.

బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్‌లో..



బండ్లగూడ: బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ శానిటేషన్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందాయి. శానిటేషన్ సిబ్బంది మల్లేష్, శివానంద్, పుష్పమ్మలకు గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ అమోయ్‌కుమార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాలను స్వీకరించారు.

అత్తింటి వేధింపులకు గృహిణి బలి

రాజేంద్రనగర్: అత్తింటి వేధింపులు తాళలేక ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన రాజేంద్రనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మహ్మద్ ఖలీల్‌పాషా వివరాల ప్రకారం.. వికారాబాద్ సాయిబాబా కాలనీకి చెందిన ఎం.రేణుకా(23), జగన్(25)లకు 2021లో వివాహం జరిగింది. వివాహ సమయంలో రూ. లక్ష కట్నం, ఐదున్నర తులాల బంగారం ఇచ్చారు. వివాహం అనంతరం జగన్ తన భార్య రేణుకతో పాటు తల్లి ఎల్లమ్మ, తండ్రి యాదయ్య, అన్న మహేందర్‌తో కలిసి కోకాపేట్ ప్రాంతంలో నివసిస్తున్నారు. కొన్ని రోజుల తర్వాత అత్తమామతో పాటు భర్త, బావ అనుమానంతో వివిధ రకాలుగా వేధిస్తున్నారు. ఇదే విషయమై రేణుక తన తల్లిదండ్రులకు తెలపడంతో పెద్దల సమక్షంలో పంచాయతీ సర్ది చెప్పారు. వేధింపులు అధికం కావడంతో భార్యాభర్తలిద్దరూ రెండు నెలల క్రితం కాళీమందిర్ ప్రాంతంలో ఓ అద్దె ఇంట్లో ఉంటున్నారు. ఈ క్రమంలో 25న ఇద్దరు గొడవ పడగా జగన్ భార్యను చితకబాది బయటకు వెళ్లాడు. మనస్తాపం చెందిన రేణుక ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. తన మరణానికి కారణం అత్తమామ, బావ, భర్త వేధింపులే అంటూ రాసిన సూసైట్‌నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

బ్రాహ్మణ చిన్నారులకు ఉపనయనం

చార్మినార్: వేద పండితుల మంత్రోచ్ఛరణల నడుమ 19 మంది బ్రాహ్మణ చిన్నారులకు ఉపనయనం కార్యక్రమాన్ని నిర్వహించారు. దక్షిణ భారతీయ కన్యా కుబ్జ బ్రాహ్మణ సమితి ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఈ ఉపనయనం కార్యక్రమానికి పలువురు అధికార, అనధికార ప్రముఖులు, వేద పండితులు హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. ఉప్పుగూడలోని సమితి కార్యాలయంలో గురువారం జరిగిన ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా కొనసాగింది. సమితి అధ్యక్షులు రాం కుమార్ తివారీ, ఉపాధ్యక్షులు రాకేశ్ తివారీ, ప్రధాన కార్యదర్శి విజయ్‌పాల్ పాండే పాల్గొని ఉపనయనానికి హాజరైన చిన్నారులతో పాటు కుటుంబ సభ్యులకు తగిన ఏర్పాట్లు చేశారు.

దొంగల ముఠా అరెస్టు


వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి

రాజేంద్రనగర్: పార్కు చేసి ఉన్న ద్విచక్ర వాహనాలను దొంగిలిస్తున్న ముఠాను రాజేంద్రనగర్ పోలీసులు పట్టుకున్నారు. గురువారం రాజేంద్రనగర్ ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శంషాబాద్ డీసీపీ జగదీశ్వర్‌రెడ్డి వివరాలు వెల్లడించారు. మైలార్‌దేవ్‌పల్లి కింగ్స్ కాలనీకి చెందిన మహ్మద్ అఖీల్‌ఖాన్ (23) పాత నేరస్తుడు. ఇతడిపై వివిధ స్టేషన్ల పరిధిలో 23 కేసులు ఉన్నాయి. జైలు నుంచి వచ్చిన అఖిల్‌ఖాన్ శాస్త్రీపురం ప్రాంతానికి చెందిన సోహెబ్ అలీ(19)తో జతకటి 12 వాహనాలను దొంగలించి నిజామాబాద్ ప్రాంతానికి చెందిన షేక్ మహమూద్, జీడిమెట్ల ప్రాంతానికి చెందిన షేక్ రఫీక్‌కు విక్రయించి వచ్చిన డబ్బులతో జల్సాలు చేశారు. సమాచారం అందుకున్న రాజేంద్రనగర్, శంషాబాద్ పోలీసులు మహ్మద్ అఖీల్‌ఖాన్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనాలకు పాల్పడుతున్నట్లు ఒప్పుకున్నాడు. వారి నుంచి 12 వాహనాలతో పాటు ఓ కత్తిని స్వాధీనం చేసుకున్నారు. పీడీ యాక్ట్ కోసం ఉన్నతాధికారులకు సిఫారస్సు చేసినట్లు వెల్లడించారు. వీరిని పట్టుకోవడంతో చాకచక్యంగా వ్యవహరించిన రాజేంద్రనగర్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, ఇన్‌స్పెక్టర్ క్రాంతికుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ నర్సింహతో పాటు సిబ్బందిని డీసీపీ అభినందించారు.

యాంకర్ శ్రీముఖి సందడి

మియాపూర్ : చందానగర్‌లో ఓ జువెలరీ షాపును గురువారం యాంకర్ శ్రీముఖి ప్రారంభించారు. షాపింగ్ సెంటర్‌లో నగలను ధరించి సందడి చేసింది. నిర్వాహకులు వెంకటేశ్వర్, బాలకృష్ణ, నాగేశ్వర్ రావు, ప్రవీణ్‌కుమార్, జగదీశ్వర్‌రావు పాల్గొన్నారు.

అలరించిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు

గోల్కొండ: తాము దేశం కోసం పోరాడే జవానులం, దొంగలను పట్టుకునే పోలీసులం అంటూ పోలీస్, జవాను వేషధారణతో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు. టోలిచౌకి రవీంద్రభారతి పాఠశాలలో జరిగిన ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశంలోని వివిధ రాష్ట్రాల ప్రజల వేషధారణలతో చిన్నారులు అలరించారు. పాఠశాల డీన్ ప్రియామనీష్, ప్రిన్సిపాల్ శిరీష తదితరులున్నారు.

హిస్టరీ గైడ్ సేవలు వెలకట్టలేనివి

గోల్కొండ: గోల్కొండ కోట హిస్టరీ గైడ్స్ పర్యాటకులకు చేస్తున్న సేవలను వెలకట్టలేమని గోల్కొండ కోట హిస్టరీ గైడ్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు మహ్మద్ హర్షద్ అన్నారు. గురువారం గోల్కొండ కోట వద్ద హిస్టరీ గైడ్స్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొంత మంది హిస్టరీ గైడ్స్ దశాబ్దాలుగా పని చేస్తున్నారని కోటకు వచ్చేపర్యాటకుల సంఖ్య పెరుగుతున్నా కూడా వీరి ఆదాయం మాత్రం అంతంత మాత్రంగానే ఉంటుందన్నారు. ప్రభుత్వం వీరికి సరైన రీతిలో ప్రోత్సహించి గౌరవ వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు.

శారదా విద్యానికేతన్‌లో వసంత పంచమి వేడుకలు


సామూహిక అక్షరాభ్యాసం నిర్వహిస్తున్న వేద పండితులు

మణికొండ: నార్సింగి మున్సిపాలిటీ కేంద్రంలోని శారదా విద్యానికేతన్ పాఠశాలలో గురువారం వసంత పంచమిని పురస్కరించుకుని చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ ఉషారాణి పాల్గొని మాట్లాడారు. ఎలాంటి డొనేషన్లు లేకుండా ఉచితంగా అడ్మిషన్లు ఇవ్వటం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ పూర్ణిమా భరత్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్ఎండీసీ సుస్థిర రిపోర్టు ఆవిష్కరణ

గోల్కొండ: దేశానికి కావాల్సిన అమూల్యమైన ఖనిజాలను అందిస్తూనే నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ప్రకృతి సమతుల్యతను కూడా కాపాడుతుందని ఎన్ఎండీసీ సీఎండీ సుమిత్ దేబ్ అన్నారు. గురువారం ఆయన మాసబ్‌ట్యాంక్‌లోని ఎన్ఎండీసీ కార్యాలయంలో కంపెనీ సుస్థిర రిపోర్టును ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. ఈ రిపోర్టు ఎన్విరాన్‌మెంట్, సోషల్ అండ్ గవర్నెన్స్ సూత్రాలపై ఆధారపడి ఉందన్నారు. కంపెనీ ప్రధానమైన 9 అంశాలపై ఇది రూపొందించబడిందని ఆయన అన్నారు. అమితవ్ ముఖర్జీ, సీవీఓ. దిలీప్‌కుమార్ మొహంతీ, విశ్వనాథ్ తదితరులున్నారు.

ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాలి

గోల్కొండ: ప్రభుత్వ ఆస్పత్రుల్లో స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర అజయ్ కుమార్ అన్నారు. గురువారం ఆయన గోల్కొండ ఏరియా ఆస్పత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆస్పత్రి వైద్యాధికారులతో కలిసి ఆస్పత్రి థియేటర్, ఇన్‌పేషెంట్ వార్డుతో పాటు ప్రసూతి వార్డును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆస్పత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ మజహర్ ఉల్లా ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్‌తోపాటు ఇతర విభాగాలలో శుభ్రతపై తీసుకుంటున్న వివరాలను ఆయనకు వివరించారు.